


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 30 జూన్ 2025 పేజీలు 05

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్





- ఋతుపవనాలు ముందే. వచ్చినా - మేఘాల దోబూచులాట..
- వాన చుక్క చిన్నచూపు - చినుకురాలేదు.. చేను తడవదు.. చింత తీరదు!
- రిజర్వాయర్లలో క్రమేపి తగ్గుతున్న నీటి నిల్వలు - ప్రశ్నార్థకంగా మారుతున్న
- రెండవ పంటసాగు ఆందోళనలో రైతున్నలు

## రోడ్డు బాగు చేయాలని ఆందోళన చేపట్టిన

మూడు గ్రామ పంచాయితీల గ్రామస్తులు




నేరాల నిర్మూలనకే

## కార్డెన్ సెర్చ్

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు - సిఐ సత్యనారాయణ




## బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెట్ కంపెనీ



- డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**
బీఆర్ఎస్ పార్టీ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఘాటైన విమర్శలు చేసారు. కంపెనీ ఓనర్ దొర చెప్పినట్టు నడుచుకోవడమే అందులోని నాయకుల పని తప్ప వారంటూ చేసిందేమీ లేదని విమర్శించారు.ప్రజాపాలనలో ఒక జిల్లా ఇంచార్జి మంత్రిగా ప్రజల సమస్యలను,అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించేందుకు వచ్చిన మంత్రి పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చిందని విమర్శించిన మాజీ మంత్రి జోగు రామన్నగతంలో జిల్లాకు ఏం ఒరగబెట్టారో చెప్పాలని ప్రశ్నించారు.ఆదివారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బి ఆర్ ఎస్ నాయకుల,జోగురామన్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. (మిగితా. 2లో)

## మురుగు తొలగించారు

**వాంకిడి జూన్ 29,సూర్య మేజర్ న్యూస్**
కంపు కొడుతున్న ఇంద్రానగర్ కాలనీ శిర్శికాన సూర్యా మేజర్ దినపత్రికలో ఆదివారం ప్రచూరితమైన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగించారు. నిలకడగా ఉన్న మురుగు నీటిని ఆయిల్ ఇంజన్ల సహాయంతో తొలగించేలా చర్యలు తీసుకున్నారు. దుర్గంధ భరితంగా ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య పనులు చేపట్టారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.







ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు

## రాథోడ్ రమేష్ చేసిన సేవలు మరువలేనివి

- కడెం బీజేపీ నాయకులు



**కడెం, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, మాజి జెడ్పీ చైర్మన్ దివంగత నేత రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం కడెం మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రాథోడ్ రమేష్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడెం మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కడెం ఖానాపూర్ మండలల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత నిరీక్షణ

**- ఋతుపవనాలు ముందే. వచ్చినా - మేఘాల దోబూచులాట - వాన చుక్క చిన్నచూపు**
**- చినుకురాలేదు.. చేను తడవదు.. చింత తీరదు!- రిజర్వాయర్లలో క్రమేపి తగ్గుతున్న నీటి నిల్వలు- ప్రశ్నార్థకంగా మారుతున్న**
**- రెండవ పంటసాగు ఆందోళనలో రైతున్నలు**

**లక్షెట్టిపేట, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం :**

ప్రస్తుత సీజన్ నేపథ్యంలో రెండవ పంటను సాగు చేస్తున్న అన్నదాతలు వర్షం కోసం కోటి ఆశలతో నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది ఋతు పవనాలు ముందే వచ్చినప్పటికీ అనుకూలించని వాతావరణ పరిస్థితుల వల్ల మేఘాల దోబూచులాడుతూ అన్నదాతలను మరింత అశపెడుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న తొలకరి వర్షాలు కూడా ఏదో ఒక ప్రాంతానికి పరిమితమవుతుం డటంతో లక్షలాది రూపాయల పెట్టుబడులు వెచ్చించి వర్షాధార పంటలు సాగు చేస్తున్న రైతాంగాన్ని మరింత నిరాశకు గురి చేస్తుంది. వానచుక్క చిన్న చూపు చూస్తుందని, చినుకురాలదు.. పంట చేను తడవదు.. మనస్సులో చింత తీరదంటూ పలువురు అన్నదాతలు వాపోతున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు క్రమేపి తగ్గుముఖం పడుతుంటడంతో ఆయా జలాశయాల పరీవాహక ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్న రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇదిలా ఉండగా.. పలు ప్రాంతాల్లో మోటారు. బోర్ల కింద పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి అడుగడుగునా చోటు చేసుకుంటున్న అప్రకటిత కరెంట్ కోతలు చుక్కలు చూపిస్తున్నాయి. నిర్దే శిత రోజు వారి షెడ్యూల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా రావడం... పోవడం జరుగుతుందటంతో కరెంట్ కోసం రైతులు పడిగాపులు కాయాల్సిన దయనీయ పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. సకాలంలో వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండకపోతే పెట్టుబడుల నిమిత్తం చేసిన అప్పుల భారంతో తాము కుదేలవడం ఖాయమన్న ఆందోళనలు పలువురు అన్నదాతల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

## రోడ్డు బాగు చేయాలని ఆందోళన చేపట్టిన మూడు గ్రామ పంచాయితీల గ్రామస్తులు

**చింతలమానేపల్లి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో జూన్ నెల ప్రారంభం నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో గూడెం, చిత్తామా, కేతీని, కర్జెల్లి వరకు రోడ్ మొత్తం బురద మాయం అయింది. చినుకు పడితే చాలు బురధతో మండల కేంద్రానికి వెళ్లాలంటే గంటన్నర సమయం పడుతుంది. ఈ బురద, గుంతల రోడ్డు వలన ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. విద్యార్థులు చదువుకోవడానికి వెళ్లాలన్న చాలా ఇబ్బందికి గురిఅవుతున్నాం అంటూ మూడు గ్రామ పంచయతీల గ్రామస్తులు బురద, గుంతల మయంగా మారిన రోడ్డుపై ఆదివారం ఆందోళన చేపట్టారు. విషయం పై మండల, జిల్లా ఉన్నత అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజకీయ నాయకులు చొరవ తీసుకోని వెంటనే రోడ్డును మరమ్మతులు నిర్వహించి బాగు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయంతో - కోసు పటేల్ గూడలో ఘనంగా ఆకాడి పండుగ

**సిరికొండ ,జూన్ 29 ,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను మరువకూడదు ఎన్నో



సంవత్సరాల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న మన ఆచారాలను సంప్రదాయంగా ప్రకారం జరుపుకోవాలని గ్రామ పటేల్ కుమరం రావుజీ అన్నారు. సిరికొండ మండలలోని కోసు పటేల్ గూడలో ఆదివారం గ్రామ పొలిమేరలో ఉన్న రాజుల్ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆషాడ మాంసంతో ఈ పండుగ మొదలవుతాయని ఈ ఆకాడి పండుగ రోజు నుంచి అడవిలో మేత కోసం వెళ్లిన పాడి పంట పశు అడవి జంతువుల నుంచి కాపాడాలని వ్యవసాయ చేలో పాడి పంట ఆరోగ్య ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. అటవీ ప్రాంతంలో ప్రత్యేక భోజనం తయారు చేసి దేవతకు నైవేద్యంగా సమర్పించి అందరూ చిన్న, పెద్దలు కలిసి భోజనం చేస్తారని అన్నారు.ఎన్నో సంవత్సరాల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న మన ఆచారాలను పాటించడం చాలా గొప్పగా ఉంది అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ,కుమరం జనార్దన్,దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరెంగ వాగు, కార్భరి కుమరం కోసేరావ్, లక్ష్మణ్, కేశవ్ రావ్, లింబరావ్, పెందుర్ చందు, జంగు, మారుతి, శివకుమార్, రమేష్, సూర్యబాన్, శత్రుఘున్, జనార్దన్, గ్రామ పెద్దలు యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మన ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను మరువకూడదు - గ్రామ పటేల్ కుమరం రావుజీ, కుమరం యాదవ్ రావ్, (సిరికొండ మండల తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు

మన ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను మరువకూడదు ఎన్నో సంవత్సరాల కాలం నుండి తాత ముత్తాల నుంచి వస్తున్న ఆకాడి పండుగ అంటే రాజుల్ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారని, ఈ పండుగతో మొదలు పెట్టిన అనంతరం ఏత్మసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి అక్కుర్ పోక్ నెలలో కోలా ఆటలతో నృత్యం చేస్తారు అన్నారు.ఈ ఆకాడి పండుగ అంటే మాకు చాలా పవిత్రమైన పండుగ వ్యవసాయ చేలో పత్తి విత్తనాలు వివిధ రకాల పంటలను పెట్టుకున్నాము ,వ్యవసాయ చేలో కలుపు చేయడం కుదరదు ముందుగా మనకు ఈ ఆకాడి దేవత అంటే రాజుల్ పెన్‌కు అటవీ ప్రాంతంలో ఉన్న దేవతలకు ప్రత్యేక నైవేద్యంగా సమర్పిస్తారు కోడి బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఆ తర్వాత లక్ష్మణ రేఖ వంటి గీతను గీసి పశువులతో ఆ గీత దాటించి అడవులకు తీసుకెళ్తారు. వర్షాకాలంలో మేతకు అడవిలోకి వచ్చే పశువులకు ఎలాంటి ప్రమాదాల నివారణకు వనదేవతలు చూసుకోవాలని ఆనవాయితీగా వస్తున్న ఆచారాలను పాటించాలని అన్నారు.





## నేరాల నిర్మూలనకే కార్డెన్ సెర్చ్

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు.- సిఐ సత్యనారాయణ**

**కెరిమెరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ,ఏఎస్ పి ఆసిఫాబాద్ చిత్తరంజన్ ఆదేశాల మేరకు వాంకిడి సీఐ సత్యనారాయణ కెరమెరి ఎస్సై ఎన్ మధుకర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి ఆదివారం ఉదయం మండలంలోని గోయగాం గ్రామంలో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు.ఇన్సూరెన్స్ పత్రాలు ,సరిగా నెంబర్ ప్లేట్ లేని47వాహనాలు కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని,ప్రజల రక్షణ,భద్రత భావం,సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఆయన తెలిపారు. నిషేధిత గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం,వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.వాహనాల సంబందించిన వపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదని, ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు.మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు.మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి.మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు. మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో,ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన,ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెట్ కంపెనీ - డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

మాజీ మంత్రి జోగురామన్నవ్యాఖ్యలను, బీఆర్ఎస్ పార్టీనుద్దేశంచి ఘాటు విమర్శలు చేసారు.పదేళ్లు మీకు అధికారమిస్తే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మీ అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించారు... కాని ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో లక్షకోట్లు మిషన్ భగీరథ ప్రాజెక్ట్ కి యాభైవేల కోట్లు ఖర్చు చేసినా ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు.ఒక్క ఉద్యోగం లేదనీ,ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. డబుల్ బెడ్ రూంపథకం పూర్తిగా నిరుపయోగమనీ ఆరోపించారు. ప్రజలకిచ్చిన ఒక్క హామీ కుడా నెరవేర్చలేదన్నారు.కాని తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి కొద్దిరోజుల్లోనే ప్రజాప్రభత్వంగా ప్రజల మన్ననలు పొందిందనీ తెలిపారు.ఆరు గ్యారెంటీల అమలుతో పాటు 60వేల ఉద్యోగాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు.21వేల కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.అంతేకాకుండా సన్నబియ్యం పంపిణీ, 9వేల కోట్ల రైతుభరోసా అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే నని గుర్తు చేశారు.ఈ సమావేశంలో నాయకులు గిమ్మసంతోష్ ,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, మాజీ కౌన్సిలర్ సందా నర్సింగ్ ,రఫీక్,బూర్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎథిక్ అకాడమీలో మానసిక అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల టౌన్,జూన్ 28,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలో గల ఎథిక్ అకాడమీలో బిల్డింగ్ బ్రిడ్జెస్ పేరుతో మానసిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్.సి.మంజులారావు ముఖ్య అతిథిగా పాలొగొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మంజులారావు మాట్లాడుతూ పిల్లల భావోద్వేగ వికాసం,తల్లిదండ్రుల ప్రవర్తన శైలిలో మార్పు,సమర్థవంతమైన ప్రవర్తనను ప్రోత్సహించాలని కోరారు.పిల్లలను ఎప్పుడూ ఇతరులతో పోల్చకూడదు అన్నారు.తల్లిదండ్రులు గతంలో తమకు ఎదురైన పరిస్థితులను ప్రస్తావిస్తూ పిల్లలపై ఒత్తిడిని కలిగించకూడదు అన్నారు.పిల్లల ప్రపంచంలోకి అడుగుపెట్టి,వారి కళ్లతో ప్రపంచాన్ని చూసే ప్రయత్నం చేయాలిని అన్నారు.అప్పుడు మన సూచనలు వారి మనసులో నాటుబడతాయి అన్నారు. డా. మంజులారావు సందేశాన్ని వీక్షకులు మక్కువతో ఆలకించి,పిల్లలతో తమ అనుబంధాన్ని మరింత సానుకూలంగా మార్చుకునే విధంగా స్పందించారు.డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కేవలం పాఠశాల స్థాయిలో కాదు సమాజానికీ అవసరమైనవే అన్నారు. ప్రతి తల్లి తండ్రి ఈ మారుతున్న యుగానికి అనుగుణంగా తమ పాత్రను సమీక్షించుకోవాలిని కోరారు.పిల్లల మనోవికాసం కేవలం చదువుతో కాదు,మన మాటలతో,మన శైలితో తీర్చిదిద్దబడుతుంది అన్నారు.అందుకే మేము ఈ తరహా కార్యక్రమాలను మళ్లీ మళ్లీ నిర్వహించాలన్న సంకల్పంతో ఉన్నాము అన్నారు.ఈ సమావేశంలో పట్టణాన్ని ప్రముఖ వైద్యులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అధికారులు చేయని పనులను మహిళలు చేసి చూపిస్తున్నారు

**కాగజ్నగర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజలు (మహిళలు) రోడ్డెక్కి తిరుగుబాటు చేస్తున్నా కానీ అధికారుల్లో చలనం రాదా...! రాజకీయ నాయకులకు పట్టింపు లేదా..? మద్యం దుర అలవాట్లకు బానిసలుగా మారిన కుటుంబాల్లో నిత్యం గొడవలు, ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మహిళలు బెల్ట్ షాపులపై దాడులు చేస్తూ, ఆదివారం తిరగబడ్డారు. మరి ఇప్పటికైనా అధికారుల్లో చలనం రావాలని ఆశిద్దాం...!

సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామంలో సంవత్సర క్రితం మొదట మహిళలు బెల్ట్ షాపులను మూసి వేయించాలని ఆందోళన చేశారు. ఈ నెలలో కౌటాల మండలం కణికి గ్రామంలో మద్యంపై మహిళలు ఆందోళన చేశారు. రెండు రోజుల క్రితం చింతగూడ, కోయవాగుకు చెందిన మహిళలు తమ గ్రామాల్లో విచ్చలవిడిగా, పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారని వాటి వల్ల తమ కుటుంబాల్లో తీవ్ర మనస్పర్దలు వస్తున్నాయని తమ భర్తలు, కొడుకులు అన్నలు, తమ్ముళ్లు, ఎప్పుడు పడితే అప్పుడు అందుబాటులో ఉన్న




బెల్ట్ షాపులలో మద్యం తాగి వచ్చి గొడవలు పడుతున్నారని అరాచకాలు సృష్టిస్తున్నారని తాగిన మైకంలో కుటుంబంలోని ఆడవాళ్లను కొడుతూ ఇంట్లో ఉన్న డబ్బులు ఎత్తుకు పోతున్నారని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. కాగజ్నగర్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు మొన్న పెద్ద ఎత్తున ధర్నా చేసి సీఐ రవికుమార్ కు వినతి పత్రం కూడా ఇచ్చారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకొని ఎక్సైజ్ అధికారులు, అందుకే వారి ఆవేశం, బాధ ,ఆక్రందన కట్టలు తెంచుకొని అక్రమ మద్యంషాపులు, గుడుంబా తయారు చేసే కేంద్రాలపై దాడులు చేయడం మొదలుపెట్టారు ఇదంతా చూస్తా ఉంటే ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో వారు ఎంత ఆవేదన చెందుతున్నారో పెద్ద ఎత్తున ప్రభుత్వమిచ్చే జీతాలు తీసుకుంటూ అడపాదడపా చిన్న చిన్న కేసులు పెడుతూ తమ డ్యూటీ తాము సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని వారి ఉన్నతాధికారులకు తెలిసేలా ప్రవర్తిస్తూ సామాన్య ప్రజలకు న్యాయం చేయని సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వారికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే - అనిల్ జాదవ్

**నేరడిగొండ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలనికి చెందిన నాంపల్లి బ్రహ్మానంద్ ఉపాధ్యాయులు



పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బ్రహ్మానందం ఉపాధ్యాయునికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బ్రహ్మానంద్ను సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని అన్నారు. బ్రహ్మానందం మంచి ఉపాధ్యాయునిగా పేరు సంపాదించారని, ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన గాని విద్యార్థులకు మంచి సూచనలు అందజేస్తూ ఉండాలని అన్నారు. బ్రహ్మానంద్ కుటుంబ సభ్యులతో ఆనంద సమయం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం - ఏఎస్ డబ్ల్యూఓ రవీందర్

**లక్షెట్టిపేట, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే క్రమంలో ప్రతి ఉద్యోగి ఎంతో కష్టపడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. అంకిత భావంతో సుమారు 35 ఏండ్లు సర్వీస్ ను పూర్తి చేసుకోవడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు బోనగిరి సుక్కమ్మ అందించిన సేవలు మరువలేనివన్నారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్



రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా వసతి గృహ విధుల నిర్వహణ కత్తిమీద సాము అని వివరించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించే క్రమంలో వంట మనిషి బాధ్యత ఎంతో ముఖ్యమైనదని వివరించారు. అనంతరం పలువురు వసతి గృహ సంక్షేమాధికారులు ఉద్యోగ నిర్వహణలో గల బాధ్యతలు సవాళ్ళ గురించి వివరిస్తూ రిటైర్మెంట్ వరకు పని చేయడం గర్వకారణమన్నారు. అనంతరం సుక్కమ్మ - లింగయ్య దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు రాజు, రాజ గోపాల్, శ్రీనివాస్, కిషోర్, ప్రశాంత్, కుమార్, సునీత రాణి, సద్గుణ, గోపాల్, వసతి గృహ సిబ్బంది జానీ, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి రామచందర్ ఏఐటీయూసీ కి రాజీనామా

**శ్రీరాంపూర్ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్:** వ్యక్తిగత కారణాల దృష్ట్యా, నేను శ్రీరాంపూర్ ఏరియాలో గుర్తింపు పొందిన ఏఐటీయూసీ కార్మిక సంఘం జీఎం కమిటీ సభ్యునిగా



కొనసాగుతూ, పార్టీ కార్యక్రమాలకు తగిన న్యాయం చేయలేకపోతున్నందున, నేను నా పదవికి, పార్టీ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేస్తున్నాను. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగత ఆలోచనల ప్రకారంగా తీసుకున్నది. ఇకపై నేను సింగరేణి సంస్థలో నా విధులను మరింత సమర్థతతో నిర్వహించేందుకు కృషి చేస్తాను. నా సహచరులు, పెద్దలు, కార్మిక సోదరులు ఇప్పటివరకు చూపిన సహకారం, ప్రేమ, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతి విగ్రహావిష్కరణ-ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్**

మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతి విగ్ర ఆవిష్కరణ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ స్మారక కృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. ముందుగా



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వర్గీయ రాథోడ్ రమేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నా రాజకీయ జీవితానికి రాథోడ్ రమేష్ ఆదర్శమని అన్నారు. స్వర్గీయ రాథోడ్ రమేష్ పేరులోనే దమ్మున్న నాయకుడని,ఒక శక్తి అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఒక గొప్ప నాయకుడు కోల్పోయిందని అన్నారు. బంజారా సమాజంలో టైగర్ రాథోడ్ రమేష్ గా పేరుపొందారని అన్నారు. స్వర్గీయ రాథోర్ రమేష్ 4,5 రాష్ట్రాలలో మంచి పేరు సంపాదించారని, రాథోడ్ రమేష్ ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ఉన్నానని అన్నారు. ఎప్పటికైనా రాథోడ్ రమేష్ లాగా పేరు సంపాదించాలని ఉందేదని తెలిపారు. రాథోడ్ రమేష్ తో పనిచేసి కలిసిన జ్ఞాపకాలను వర్ధంతి సభలో నెమరు వేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, ప్రీతం రెడ్డి,ఆయా మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.



# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు

**నస్పూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో, ఏ ఒక్కరి కూడా ఇల్లులు మంజూరు చేయలేదు అని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదకు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుంది అని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు.



మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణంలోని 18,21 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, ఆదివారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని, ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన లబ్ధిదారుల అందరికి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునీర్ యాదిలో విజయవంతం అయిన వైద్య శిబిరం

- శిబిరాన్ని వినియోగించుకున్న పట్టణ ప్రజలు

**రామకృష్ణాపూర్, జూన్, 29, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ పాత్రికేయుడు మునీర్ యాదిలో పేరిట రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేసిఓఏ క్లబ్ లో మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. కరీంనగర్ లోని ప్రముఖ



రేని హాస్పిటల్, మంచిర్యాల మెడి లైఫ్, శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్య పరీక్షల్లో సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు ఇవ్వడంతో పాటు అధిక సమస్యలు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కార్డు, లేదా ఇన్సూరెన్స్ ఉన్నవారు తమ యొక్క ఆసుపత్రి యాజమాన్యం వారికి పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రత్యేక వైద్య నిపుణులు సూచించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, ఈసీజీ, 2డిఈకో, కంటి పరీక్షలు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, కమిషనర్ జి రాజు, పాటు పుర రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, రఘునందన్ రెడ్డి, వద్దుల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, సిపిఐ పార్టీ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు ఎండి అక్బర్ ఆలీ, పలువురు మాజీ కౌన్సిలర్స్ ఇతర పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రాథోడ్ రమేష్ చేసిన కృషి మరువలేనిది

**ఆదిలాబాద్,జూన్ 29సూర్య మేజర్ న్యూస్ :**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ గా ఎంపీ ఎమ్మెల్యేగా అనేక పదవులు ఉంది జిల్లా అభివృద్ధికి రాథోడ్ రమేష్ చేసిన కృషి మరువలేనిదని ఎంపీ గేదమ్ నగేష్ ,ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,వెద్మ బొజ్జు పటేల్, రామారావు పటేల్, పాయల శంకర్, అనిల్ జాదవ్, పాల్వాయి హరీష్ కుమార్ బాబు, ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ చిట్యాల సు హాసిని రెడ్డి, టి పిసి సి వైస్ ప్రెసిడెంట్ , ఆత్రం సుగుణక్క,కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర శ్యాం నాయక్ తదితరులు పేర్కొన్నారు. ఆదివారం మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ వర్ధంతి



కార్యక్రమంను నిర్వహించగా, స్మృతి వనం ఏర్పాటు చేయగా దీని ప్రారంభోత్సవానికి వీరు పెద్ద సంఖ్యలో తరలిరాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్టీల కతీతంగా ఎందరో మంది నేతలు నాయకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాథోడ్ రమేష్ జెడ్పీటీసీ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పదవులను చేపట్టి,ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా పనిచేసిన గొప్ప నాయకుడిని అన్నారు.నేడు సమాజం గొప్ప నేతను కోల్పోయిందన్నారు.ఆయన ఈ ప్రాంతానికి అందించిన సేవలు మరవలేనివన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి ఆర్ ఎస్,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోరుగా ప్రవేశాలు

**ఆదిలాబాద్,జూన్29,సూర్య మేజర్ న్యూస్ :**
శనివారం విడుదలైన మూడోదశ దోస్త్ డిగ్రీ ప్రవేశాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పోటెత్తాయనీ ,కేవలం మూడో దశలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ లో 288, డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్ లో 279, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూర్ లో 462, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో 90 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందనున్నారనీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగీత తెలిపారు. వీటికి మొదటి, రెండు దశల్లో విద్యార్థులు పొందిన ప్రవేశాలు అదనం.కాగ ఈ విద్యా



సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పట్ల విద్యార్థులకు నమ్మకం కనబరిచారనీ తెలిపారు.ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు ప్రవేశాల కోసం తీవ్రంగా శ్రమించారనీ. ఇంకో దశ అవకాశం కల్పిస్తే ఇంకా చాలా మంది ప్రవేశాలు పొందనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 30-06-2025 న చివరి తేదీ కావడంతో ఆదివారం అయినప్పటికీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ లో ప్రిన్సిపాల్ సంగీత ఆధ్వర్యంలో అధ్యాపకులు రవికిరణ్, రమాకాంత్ గౌడ్, రాజ్ కుమార్, జ్ఞానేశ్వర్, సంతోష్ కుమార్, జగ్రామ్, ఇమ్రాన్ తదితరులు అందుబాటులో ఉండి విద్యార్థుల ప్రవేశాలు పూర్తి చేశారు.

## ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం
### - ఏఎస్ డబ్ల్యూఓ రవీందర్

**లక్షెట్టిపేట, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే క్రమంలో ప్రతి ఉద్యోగి ఎంతో కష్టపడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. అంకిత భావంతో సుమారు 35 ఏండ్లు సర్వీస్ ను పూర్తి చేసుకోవడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు బోనగిరి సుక్కమ్మ అందించిన సేవలు మరువలేనివన్నారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా వసతి గృహ విధుల నిర్వహణ కత్తిమీద సాము అని వివరించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించే క్రమంలో వంట మనిషి బాధ్యత ఎంతో ముఖ్యమైనదని వివరించారు. అనంతరం పలువురు వసతి గృహ సంక్షేమాధికారులు ఉద్యోగ నిర్వహణలో గల బాధ్యతలు సవాళ్ళ గురించి వివరిస్తూ రిటైర్మెంట్ వరకు పని చేయడం గర్వకారణమన్నారు. అనంతరం సుక్కమ్మ - లింగయ్య దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు రాజు,రాజ గోపాల్, శ్రీనివాస్, కిషోర్,ప్రశాంత్, కుమార్, సునీత రాణి, సద్గుణ, గోపాల్, వసతి గృహ సిబ్బంది జానీ,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### మహా న్యూస్ కార్యాలయం దాడి చేసిన
## దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**ఉట్నూర్,జూన్ 29 మేజర్ సూర్య న్యూస్:**
మహా న్యూస్ ఆఫీస్ ఫర్నిచర్ ధ్వంసం చేసి జర్నలిస్టులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి(టియుడబ్ల్యుజె( టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు బేత రమేష్ డిమాండ్ చేశారు. నిన్న మహా న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఉట్నూర్లో ఆదివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఏజెన్సీ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. టియుడబ్ల్యూజె,టీజేఎఫ్,జిల్లా అధ్యక్షుడు బేత రమేష్



మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియాపై భౌతిక దాడులు సరికాదన్నారు. ఘటనకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే జర్నలిస్టు తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సినీయర్ జర్నలిస్టులు సయ్యద్ కరీం, ఉట్నూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాడి మల్లేష్, ప్రధాన కార్యదర్శి జావిద్,రాజగోపాల్,అక్బర్,స్వామి, శ్రీనివాస్, కొండ ప్రశాంత్, అశోక్, సతీష్‌లు పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
## కారణంగా మూడు గేదెలు మృతి

**కడెం, జూన్ 29 ,సూర్యమేజర్ న్యూస్:**
కడెం మండలం సారంగాపూర్ గ్రామంలో కరెంట్ షాక్ తో కోలా శ్రీనివాస్, కోలా లక్ష్మీ నర్సయ్య, చేపూరి నర్సయ్య లకు చెందిన మూడు గేదెలు మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే పంట పొలాల్లో విద్యుత్ స్తంభం నుండి ఊడి తెగి పడిపోయిన కరెంట్ తీగను తాకి గేదెలు చనిపోయినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. విద్యుత్ తీగలు పడిపోయినపుడు విద్యుత్ అధికారులు తీగలను సరిచేయకుండా నిర్లక్యంగా ఉండటం కారణంగానే మా గేదెలు చనిపోయాయి అని బాధితులు పేర్కొన్నారు. లింగాపూర్ సబ్ స్టేషన్ కి ఫిర్యాదు చేయాలి అని ఫోన్ చేస్తే సబ్ స్టేషన్ ఫోన్ ఆఫ్ చేసుకుని విధులు నిర్వర్తిస్తున్నారు అని బాధితులు పేర్కొన్నారు. చనిపోయిన గేదెలు ఒక్కొక్కటి సుమారుగా 60 వేలు వరకు ఉంటుంది అని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన కరెంట్ అధికారులపై చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వ అధికారులు, నాయకులు బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందించాలి అని బాధిత రైతులు కోరుతున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

**బేల, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రశేఖర్



డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రి కట్టించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. ఆస్పత్రిని వెంటనే ప్రారంభించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బర్కాడే రాము,మాజీ మండల అధ్యక్షుడు దత్తా నిక్కం, సందీప్ ఠాక్రే,మాజీ సర్పంచ్ రాకేష్,దర్నె జీవన్,గంగాధర్, నార్లవర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బంధాలు మళ్లీ కొత్త వైన రోజు
### - వాంకిడిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వాంకిడి ,జూన్ 29,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా



నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు పుష్పాలతో ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. గడిచిన 20 ఏండ్ల కాలంలో మృతి చెందిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల చిత్రపటాలు ఏర్పాటు చేసుకుని పూల మాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పాటలు, నృత్యాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు హాజరు కాగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాంపల్లి శంకర్, శ్రీనివాస్, సాయన్న, రాములు, శంకర్, ధర్మబాయి. లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఎంపీ రఘువీరారెడ్డి

**ఆదిలాబాద్,జూన్ 29 ,సూర్య మేజర్ న్యూస్ :**
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదివారం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్గొండ ఎంపీ రఘువీరారెడ్డిని నియమించింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో హెూం శాఖ మంత్రిగా పనిచేసిన జానారెడ్డి తనయుడు ఎంపీ రఘువీరా రెడ్డికి ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు రఘువీరారెడ్డి ని యమించడంతో పార్టీలోని ముఖ్య నేతలు నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్లు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందని అంటున్నారు.



సూర్య
www.suryaa.com



## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### పిలుపునిచ్చిన సిఐటియు

**రామకృష్ణాపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

జూలై 9 వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రామకృష్ణాపూర్ సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న



కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక లోకం ఏకమై తమ హక్కులను కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల కార్మికులు కార్పొరేట్లకు కట్టుబానిసలు చేయడానికి కుట్రలు పన్నుతున్న మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి యూనియన్ సంఘాలు సంఘటితంగా పిలుపునిచ్చిన ఈ సమ్మెలో కార్మిక లోకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, ఐలయ్య, ప్రవీణ్, సురేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్, శ్రీధర్, మల్లేష్, తాజుద్దీన్, అమీన్, పాల్గొన్నారు.

## డీడీఏన్ అర్చకుల వేతనాలను విడుదల చేయాలి

**లోకేశ్వరం జూన్ 29, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా లోకేశ్వర మండల కేంద్రంలో హనుమాన్ టెంపుల్ వద్ద లోకేశ్వరం మండల డీడీఎన్ అర్చకులు అందరూ హాజరయ్యారు. ఆయా గ్రామాల దేవాలయాల్లో సేవలు అందిస్తున్న ధూప దీప నైవేద్య అర్చకులు తమకు గత మూడు నాలుగు నెలల నుండి వేతనాలు రావడం లేదని తమ కుటుంబ పోషణని కొనసాగించలేక పోతున్నామని, ఇలా



ఆలస్యం అవ్వడం వల్ల తమ పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేకపోతున్నామని, నిత్యవసరాలు, కొనలేక పోతున్నామని అర్చకులు వాపోయారు, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీడీఎన్ అర్చకుల వేతనాలని విడుదల చేయాలని, తమ కుటుంబాలని, కాపాడాలని, ఈ సందర్భంగా అర్చకులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రతి నెల 5వ తేదీ లోపు తమ వేతనాలని వెయ్యాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, లోకేశ్వరం మండల ధూప దీప నైవేద్య అర్చకులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . డీడీఆన్ అర్చకుల సంఘం నిర్మల్ జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహస్వామి ఆధ్వర్యంలో డిడిఎన్ అర్చక ఐడెంటి కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం లోకేశ్వరం మండల ఇంచార్జ్ నిర్మల్ జిల్లా ప్రచార కార్యదర్శి పెరంబుదూర్ నరసింహ స్వామి, లోకేశ్వరం మండల అర్చకులు రామానుజ స్వామి, అన్మోల్, కైలాసప్ప, ధర్మన్న, అజయ్, ప్రశాంత్ నందకేశ్వర్, సాయి మారుతి అప్ప అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సు బోల్తా తప్పిన పెను ప్రమాదం

**గుడిహత్నూర్: జూన్ 28 మేజర్ సూర్య న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం 44 వ జాతీయ రహదారి పై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రైవేట్ బస్సు ఆదుపుతప్పి బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గాయపడినట్లు పిఎస్ఐ మధు కృష్ణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి మహారాష్ట్రలోని అమరావతికి 29 మంది ప్రయాణికులు ఇద్దరు డ్రైవర్లు ఒకరు క్లీనర్ మొత్తం 32 మందితో బయలుదేరిన ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఆదివారం ఉదయం 4:30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో జాతీయ రహదారి పై నుండి సర్వీస్ రోడ్డుపై అదుపు తప్పి పడి అందులో ప్రయాణిస్తున్నా ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా మిగతావారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే పిఎస్ఐ. మధు కృష్ణ పోలీసులతో కలిసి వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ కు తరలించారు. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మరొక బస్సును ఓవర్టేక్ చేసే క్రమంలో ఈ ఘటన సంభవించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన



**లక్షెట్టిపేట, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

మహా న్యూస్ ఆఫీసుపై జరిగిన దాడిని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట లో నిరసనకు దిగిన జర్నలిస్టు లు, నల్లబ్యాడ్జీలూ దరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి దాడికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పోలీస్టేషన్ లో పిర్యాదు చేసారు, ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ మహాన్యూస్ ఆఫీస్ పై దాడి హేయమైన చర్య ఇలాంటి దాడులు ఇక మీదట జరుగకూడదంటే వెంటనే కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి, సమాజం కోసం పనిచేసే మీడియా పై దాడి చేయడం వారి చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమం లో లక్సట్టిపేట్ సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్, ప్రింట్ మీడియా అధ్యక్షులు రాజేశ్వర్, కుమార్, రమేష్, సీనియర్ పాత్రికేయులు వై శ్రీనివాస్ పి. సత్యనారాయణ, సంతోష్, రాజు, ఎర్రం తిరుపతి, మనోజ్, అహ్మద్, బుర్ర శ్రీనివాస్, సోక్రెడ్డీస్, మహేందర్, అనిల్, షారుక్, శ్రీనివాస్, వినీత్, సత్యనారాయణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులు నివాస పత్రాలను సృష్టించిన 12 మంది నిందితులు ముగ్గురి కి రిమాండ్

### - ఏఎస్పీ కాజల్ సింగ్

**నేరడిగొండ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్:**

నకిలీ ఆధార్ కార్డు నివాస పత్రాలను సృష్టించిన 12 మంది నిందితులపై కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ పంపినట్లు ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. ఎస్పీ కాజల్ సింగ్ తెలిపిన వివరాలు ప్రకారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు తేదీ 25 రోజున సహాని సూరజ్ అనే వ్యక్తి ఇస్లాం నగర్ గ్రామము అని తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించి సిఐఎస్ఎఫ్ నందు ఉద్యోగం సాధించాడు. పోలీస్ వెరిఫికేషన్ లో భాగంగా అతని చిరునామా తప్పుగా తేలిందని తెలిపారు. అయితే అతను ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని తెలిపారు. వివిధ కోణాలలో విచారించగా తెలిసిన విషయము ఏమనగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 9 మంది ఇచ్చోడ నందు కొందరు వ్యక్తులను సంప్రదించి వారికి కావలసిన సర్టిఫికెట్లు కొరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మాట్లాడుకుని మొదటగా దీపక్ తివారి అనునతడు ఆధార్ కార్డు 40000 చేసి ఇవ్వగా అతడు ఈ సర్టిఫికెట్లను తీసుకొని పంచాయతీ సెక్రెటరీ వద్దకు వెళ్లగా పంచాయతీ సెక్రెటరీ ఈ గ్రామస్తులు కాదని సంతకం చేయలేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇస్లాం నగర్ మాజీ సర్పంచ్



భర్త షేక్ ఫరీద్ షేక్ కలీం కలిసి పంచాయతీ సెక్రెటరీ సంతకం పూజలు చేశారు. ఆ తర్వాత మీ సేవలో అప్లై చేసి తప్పుడు రెసిడెంట్ సర్టిఫికెట్లు పొందారు. దీపక్ తివారి ఉద్యోగంలో చర్య తర్వాత మిగిలిన ఎనిమిది మంది కూడా అలానే మీ సేవలో అప్లై చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసినప్పుడు వారు ఇస్లాం నగర్ వాసులు కాదని నిర్ధారణ అయింది, కానీ షేక్ ఫరీద్ షేక్ కలీం కలిసి మిగిలిన వారికి కూడా తప్పుడు రెసిడెంట్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు సృష్టించి ఇచ్చారు. ఈ సర్టిఫికెట్లకు తొమ్మిది లక్షలు మాట్లాడుకున్నారు ఇందులో మూడు లక్షల రూపాయలు ఇద్దరికీ వచ్చినట్లు తెలిపారు. మిగిలిన ఆరు లక్షలు ఉత్తరప్రదేశ్ లోని పోర్లిక్ వద్ద ఉన్నట్లు సమాచారం అందినది. ఈ విషయం తెలుసుకున్న జాదవ్ గజానంద్ (ఇస్లాంనగర్ వాసి ) వీరిని బెదిరించి డబ్బులు కొట్టడానికి ప్రయత్నించాడు. అతనికి షేక్ కలీం ఫరీద్ 20వేల రూపాయలను ఇచ్చారు. తప్పుడు దృవపత్రాలు సృష్టించిన షేక్ కలీం ఫరీదలను అలాగే వీరిని వద్ద నుండి డబ్బులు తీసుకొని, దాసిన జాదవ్ గజానందును రిమాండ్కు పంపినట్లు ఎస్పి కాజల్ తెలిపారు. ఈ నకిలీ సర్టిఫికెట్లతో కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగా లలో ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. వారి పైన కూడా విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీతోపాటు ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సై విష్ణువర్ధన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## క్యాతనపల్లి మున్నూరు కాపు సంఘం నూతన కమిటి ఎన్నిక

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బీమా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు నిర్వాహకులు. అధ్యక్షులుగా గాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య, కోశాధికారిగా మేకల సురేందర్ నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రామిడి కుమార్, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి సుధాకర్, ఆత్మకూరి మహేందర్, పానుగంటి సత్తయ్య, అసరవెల్లి సత్యనారాయణ, ముఖ్య సలహాదారుడుగా పల్లె రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంఘంలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత బాధ్యులకు తెలియ జేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని మున్నూరు కాపు కుల బంధువులు పాల్గొన్నారు.



## కార్మెల్ పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మందమర్రి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల 2000 - 01 సంవత్సరంలో పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 24 సంవత్సరాల విరామం అనంతరం బాల్య మిత్రులందరూ ఒక్క చోట చేరి సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో కలుసుకొని అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులను, పాఠశాలలో చేసిన అల్లరి పనులను స్మరించుకుని సందడి సందడిగా గడిపారు. సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరంవారి కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఆవరణలో కలియ తిరిగి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి తమ జీవితాలను మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు, పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాదర్ థామస్, జిజో, శంకర్, కిరణ్, అమర్, సారయ్య, శంకర్, సుగుణ, డి అమూల్య, ఫాతిమా, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

